# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 165 పేజీలు : 8 వెల : రూ.2/- శనివారం 11 జులై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## సోషల్ మీడియా దుష్ప్రచారాలపై
# ఆందోళన

### - ఏపీ కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ

● పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన డిజిపి ● టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సిఎం ఆదేశం



**అమరావతి,మన జనప్రగతి, జూలై 10:** సోషల్ మీడియా అంశంపై ఏపీ కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ జరిగింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాపై డీజీపీ, ఇతర పోలీస్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నేతలను కించపరుస్తూ వస్తున్న వీడియోలపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తూనే అభ్యంతరకర వ్యాఖ్యలను ఏ మాత్రం ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులకు కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం వెంటనే టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. అవసరమైతే బయటనుంచి సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కొత్తగా పీపీలను నియించుకోవాలని ఏపీ కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. మిగతా2లో...

## అసత్యాలతో రాజకీయ
# బురదజల్లుతున్న ప్రచారం

● సోషల్ మీడియాలో అతికి కళ్లెం ● సమాజానికి నష్టం కలిగించేలా తయారైన రోగం ● ఆధునిక ఫోరెన్సిక్ టూల్స్ సమకూర్చే ఆలోచన ● ప్రపంచ వ్యాప్తంగా కఠిన చర్యలు అమలుపై అధ్యయనం ● కేబినేట్ నిర్ణాయాలను వివరించిన మంత్రి పార్థసారది



**అమరావతి,మన జనప్రగతి, జూలై 10:**సోషల్ మీడియా వల్ల సమాజానికి ఉపయోగంతో పాటు తీవ్ర నష్టం కలిగించే 'రోగంగా' మారుతోందని ఎపి కేబినెట్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేబినేట్ వివరాలనురాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కె. పార్థసారథి తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో ప్రజల ఆలోచనా విధానం, పాలనా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని కేబినెట్‌లో చర్చ జరిగిందని చెప్పారు. శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి విలేకర్ల సమావేశంలో వివరించారు. విద్వేష ప్రచారం, వ్యక్తిత్వ హననం చేసే సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను గుర్తించేందుకు ఆధునిక ఫోరెన్సిక్ టూల్స్ సమకూర్చాలని ఈ కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై అన్ని ఎస్‌హెచ్ఓలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించారని పేర్కొన్నారు. సైబర్ ఇన్వెస్టిగేషన్‌లో నైపుణ్యం మిగతా2లో...



## గృహోపకరణాల యూనిట్ ఏర్పాటు చేయండి

### కుకూ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో మంత్రి లోకేశ్

**అమరావతి,మన జనప్రగతి, జూలై 10:** రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ దక్షిణకొరియా పర్యటన ఆరోరోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా గృహోపకరణాలు, నీరు, గాలి మిగతా2లో...

## ఖరీఫ్‌కు సమృద్ధిగా
# ఎరువుల నిల్వలు

● బఫర్ స్టాక్‌తో ప్రభుత్వం అప్రమత్తం ● రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల సరఫరా కొనసాగుతోంది ● రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు ● మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,మన జనప్రగతి, జూలై 10:**ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీతో పాటు అన్ని రకాల ఎరువులను ప్రభుత్వం సమృద్ధిగా అందుబాటులో ఉంచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం జులై 10వ తేదీ నాటికి 3.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 0.90 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాల వారీగా మార్క్‌ఫెడ్ గోదాముల్లో తగిన బఫర్ స్టాక్‌ను నిల్వ మిగతా2లో...



### నేడు విజయవాడలో మైనారిటీ యువత కోసం
## రాష్ట్రస్థాయి మెగా జాబ్ మేళా

సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన మంత్రి ఫరూక్

**అమరావతి,మన జనప్రగతి, జూలై 10:** విజయవాడలో నిరుద్యోగ మైనారిటీ యువత కోసం రాష్ట్రస్థాయి మెగా జాబ్ మేళా ను ఈనెల 11వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు మైనారిటీ,న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇస్లాం పేట లోని షాజహూర్ ముసాఫిర్ ఖానాలో ఉదయం మిగతా2లో...

### రావణ్ వెనక వైకాపా
## మాస్టర్ మైండ్

- మంత్రి కందుల దుర్గేశ్ ఆరోపణ


2లో

## గురజాడ తొలి స్నాతకోత్సవం
# విశాఖలో తగదు

### - విజయనగరంలోనే నిర్వహించాలని కోరిన బొత్స



**అమరావతి,మన జనప్రగతి, జూలై 10:** ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ లేఖ రాశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ గురజాడ-విజయనగరం తొలి స్నాతకోత్సవాన్ని విశాఖపట్నంలో నిర్వహించాలన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని బొత్స సత్యనారాయణ తన లేఖలో కోరారు.జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవంపై బొత్స సత్యనారాయణ స్పందించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు బొత్స లేఖ రాశారు. ఈ లేఖలో బొత్స.. స్నాతకోత్సవానికి ఆహ్వానం అందించినందుకు మిగతా2లో...



### డిపెండెంట్ ఉద్యోగాలపై
## పోరాటం ఆగదు

- 20నుంచి చేపట్టబోయే దీక్ష యధాతథం
- మణుగూరు పర్యటనలో కవిత స్పష్టీకరణ

**భద్రాద్రి కొత్తగూడెం,మన జనప్రగతి, జూలై 10:** సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో పోరాటం సాగుతుందని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 20వ తేదీ లోపు డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే దీక్ష విరమణ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇవ్వకుంటే గాంధేయ మార్గంలో నిరాహార దీక్ష చేయనున్నట్లు కవిత ప్రకటించారు. శుక్రవారం ఆమె మణుగూరులో పర్యటించారు. రెండో విడత 'బాయిబాట' రెండో రోజు పర్యటనలో మిగతా2లో...

## కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

● హరీష్ రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కెసిఆర్ ● హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన



**నల్లగొండ,మన జనప్రగతి, జూలై 10:** కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా మిగతా2లో...

# అసత్యాలతో రాజకీయ బురదజల్లుతున్న ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

కలిగిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అవసరమైతే నియమించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారని చెప్పారు. ప్రపంచంలోని అనేక దేశాలు సోషల్ మీడియా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేస్తున్నాయన్న అంశంపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సంప్రదాయ మీడియాకు ఉన్న జవాబుదారీతనం, నైతిక విలువలు సోషల్ మీడియాలో కనిపించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం, అసత్య సమాచారం పెరుగుతోందని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను రాజకీయ ప్రత్యర్థులపై దాడులు, అసత్య ప్రచారం కోసం కొందరు దుర్వినియోగం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇటువంటి కార్యకలాపాలకు కొన్ని రాజకీయ పార్టీలు కూడా ఆర్థిక సహకారం అందిస్తున్నాయని విమర్శించారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై డీజీపీ, పోలీసు అధికారులు క్యాబినెట్‌కు సమగ్ర నివేదిక సమర్పించారని పేర్కొన్నారు. విదేశాల్లో అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు, భారత ఐటీ చట్టంలోని లోపాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు వివరించారు. మహిళలను, బాలికలను కించపరిచే పోస్టులు, వ్యక్తిత్వ హననం, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని ప్రభుత్వం సహించదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారని తెలిపారు. సోషల్ మీడియా దుర్వినియోగంపై చట్టాలను మరింత బలోపేతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారని చెప్పారు. రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా రెస్పాన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సోషల్ మీడియా దుర్వినియోగం, ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. సోషల్ మీడియా దుర్వినియోగ నియంత్రణపై దేశ, విదేశాల్లో అమలులో ఉన్న ఉత్తమ విధానాలపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీఓఎం) అధ్య యనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి వివరించారు.

# ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువుల నిల్వలు

(మొదటి పేజీ తరువాయి)

ఉంచామని, ఎక్కడైనా నిల్వలు తగ్గిన వెంటనే అదనపు ఎరువులను తరలించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. చాలా కంపెనీల నుంచి ఎరువుల స్టాక్‌ను వ్యవసాయ శాఖ స్వాధీనం చేసుకుని ప్రభుత్వ గోదాముల్లో భద్రపరుస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 3,69,646 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉండగా, ఇది ఖరీఫ్ అవసరాల్లో 85 శాతం మేరకు సరిపోతుందని మంత్రి తెలిపారు. అలాగే 85,683 మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు ఉండగా, ఇది ప్రస్తుత సీజన్ అవసరాల్లో 64 శాతం మేర అందుబాటులో ఉందన్నారు. అవసరానికి అనుగుణంగా నిరంతరం అదనపు ర్యాకులు రాష్ట్రానికి చేరుతున్నాయని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా సరఫరా కొనసాగుతోందని స్పష్టం చేశారు. యూరియా నిల్వల పరంగా అన్ని జిల్లాల్లో అవసరమైన బఫర్ స్టాక్‌ను ఉంచామని, డీఏపీ పంపిణీ కూడా ప్రణాళిక ప్రకారం కొనసాగుతోందని తెలిపారు. జిల్లాల వారీగా నిల్వలు, వినియోగాన్ని ప్రతిరోజూ సమీక్షిస్తూ అవసరమైన చోట వెంటనే అదనపు నిల్వలు తరలిస్తున్నామని చెప్పారు. విజయనగరం జిల్లాలోని ఆర్. అముదాలవలస మండలం సంకిలి రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. సంకిలి ఆర్ఎస్‌కే పరిధిలో 731 ఎకరాల వరి, 90 ఎకరాల ఉద్యాన పంటలు, 80 ఎకరాల చెరకు సాగు పరిధి ఉండగా, ప్రస్తుతం 90 ఎకరాల వరి, 80 ఎకరాల చెరకు మాత్రమే సాగు జరిగిందన్నారు. ఈ ఆర్ఎస్‌కే పరిధిలోని సంకిలి, చిన్నయ్యపేట, బొడ్డవలస, అప్పాపురం, ఎం.ఆర్.పేట గ్రామాలకు తొలి దఫా అవసరంగా 811 బస్తాల యూరియా అవసరమని తెలిపారు. ఇప్పటికే బొడ్డవలస, అప్పాపురం గ్రామాలకు 225 బస్తాలు పంపిణీ పూర్తయిందని, మిగిలిన గ్రామాలకు 219 బస్తాల పంపిణీని యూరియా కార్డులు, ఒఖంఎటూ ద్వారా చేపట్టే సమయంలో రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో అదనపు డిమాండ్ ఏర్పడిందన్నారు. అదనంగా వెంటనే 444 బస్తాల యూరియాను సమీప రైతు సేవా కేంద్రం నుంచి తెప్పించి అదే రోజు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి, టోకెన్ విధానం, క్యూలైన్ ఏర్పాటు చేసి పంపిణీని కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 9,987 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు, అందులో మార్క్‌ఫెడ్ వద్ద 4,850 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులు అలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అవసరమైన ఎరువులను ప్రభుత్వం సమయానికి అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నువ్వు పనికిరావని మీ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మిడిహెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

## • డిప్యూటి సిఎం అభ్యర్థనతో సిఎం రేవంత్ అంగీకారం

**ఖమ్మం,మన జనప్రగతి, జూలై 10:** ఖమ్మం జిల్లా మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి కోర్కెను అభినందించారు. పేదలు చదువుకునేందుకు కోరిన చిన్న కోర్కెగా అభివర్ణించారు. చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి సభను ఉద్దేశించి ప్రసంగించారు. చివరలో భట్టి విక్రమార్క చేసిన విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటును అంగీకరించారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి



విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇదే వేదిక నుంచి రతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేసారు. 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో 1009.15 కోట్లు జమ చేశారు. తాజా విడుదలతో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన మొత్తం రైతు భరోసా సాయం రూ. 8,759 కోట్లకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం ద్వారా ఇప్పటివరకు దాదాపు 74 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ది చేకూరింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.45 కోట్ల ఎకరాల సాగు భూములకు గానూ మొత్తం రూ. 7,750 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# సకలం చెరువు శిఖలో ఫాతిమా కాలేజీ

**హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు**

**ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది**

**ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు**

**హైదరాబాద్,మన జనప్రగతి, జూలై 10:** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు.



మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోం దన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ గీతలు వారి మిత్రులకు అనుకూ లంగా మారిపోతున్నా యంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీ యాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై అభూత కల్పనలు, అసత్యాలు, అసలు విషయాలు వక్రీకరిస్తే మాత్రం ఉపేక్షించవద్దని మంత్రు గట్టిగా కోరినట్లు తెలుస్తోంది. ఈరోజు నుంచే సోషల్ మీడియాపై పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని స్పష్టం చేసింది. ఇప్పటికే సోషల్ మీడియాపై ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీలో కూడా చర్చించాలని ఆదేశించింది. వైసీపీ నేతలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం నుంచి దృష్టి మరల్చేందుకు కొత్త పద్ధతి ఎన్నుకున్నా రని మంత్రులకు సీఎం చంద్రబాబు చెప్పారు. వారు కావాలని ఎమ్మెల్యేలను రెచ్చగొడుతున్నారని... వైసీపీ వాళ్లు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సూచించారు. వైసీపీ ట్రాప్‌లోకి లాగేందుకు చూస్తోందని.. జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతపురం సహా మిగతా జిల్లాలలో జరిగిన సంఘటనలను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు. ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాలకు వెళ్లిన సమయంలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. రెవెన్యూ, ఇతర సమస్యలపై కూడా ఫోకస్ పెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# గృహోపకరణాల యూనిట్ ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

శుద్ధి పరికరాల సంస్థ కుకూ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు. శ్రీసిటీలోని గృహోపకరణాల క్లస్టర్‌లో అంబర్, ఈప్యాక్ డ్యూరబుల్, డైకిన్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ మొదలైనవి సంస్థలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. దేశంలో 40శాతం ఏసీలు, 35శాతం టీవీలు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయన్నారు. ఇందుకు అవసరమైన స్కిల్డ్ వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉందని వివరించారు. ఇక్కడి నుంచి ఆగ్నేయ, మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడం సులభమన్నారు. దక్షిణ భారతదేశంలో ఏసీల వినియోగం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రపంచ వాణిజ్యానికి భారతదేశం ఒక విశ్వసనీయ తయారీ భాగస్వామిగా ఉందని తెలిపారు. ఈ అనుకూలతల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో లేదా తిరుపతిలో.. గృహోపకరణాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని కుకూ ఎలక్ట్రానిక్స్ హెచ్‌వోడీ చెప్పారు. దక్షిణ కొరియాకు చెందిన ఆటోమోటివ్ పవర్ ఎలక్ట్రానిక్స్, పాసివ్ కాంపొనెంట్స్ తయారీ సంస్థ మోటివ్ లింక్ సీఈవో కిమ్ కి-హాన్, ఇంటర్నేషనల్ సేల్స్ అండ్ రీసెర్చ్ జనరల్ మేనేజర్ బైద్య శర్మతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.

# నేడు విజయవాడలో మైనారిటీ యువత కోసం రాష్ట్రస్థాయి మెగా జాబ్ మేళా

(మొదటి పేజీ తరువాయి)

9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ మైనారిటీ యువత కోసం, ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రఖ్యాతిగాంచిన 60 నుండి 70 మల్టీ నేషనల్ సంస్థలు, డోమెస్టిక్ కంపెనీలు పాల్గొంటున్నట్లు మంత్రి తెలిపారు. ఐటి , బ్యాంకింగ్ , ఫైనాన్స్, హెల్త్ కేర్,లాజిస్టిక్స్, రిటైల్ తదితర రంగాలలో వివిధ స్థాయిలలో 2500 నుండి 3500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే జాబ్ మేళా ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 10 వ తరగతి నుండి పీజీ దాకా చదివిన నిరుద్యోగులంతా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.

# రావణ్ వెనక వైకాపా మాస్టర్ మైండ్

**అమరావతి,మన జనప్రగతి, జూలై 10:** యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్ వెనుక వైకాపా ఉందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. జోసెఫ్ స్నేహితుడు గగన్ తాజాగా వైకాపా అధ్యక్షుడు జగన్‌ను కలిశారని చెప్పారు. రావణ్‌కు సాయం చేయాలని వైకాపా నేత దేవినేని అవినాశ్‌కు జగన్ సూచించారన్నారు. జడ శ్రావణ్‌కుమార్ వెనుక కూడా ఆ పార్టీ ఉందన్నారు. క్రైస్తవులను రెచ్చగొట్టి మతకలహాలు సృష్టించాలని వీరంతా చూస్తున్నారు. ఏలూరు సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. హిందూ దేవుళ్లను కించపరిచేలా జోసెఫ్ మాట్లాడాడు. నాస్తికులైతే ఏ దేవుడినీ నమ్మరు.. కానీ కొందరినే నమ్ముతానని అతడు అన్నాడు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి కుట్ర జరుగుతోందని ఆరోపించారు రూ.25 కోట్లు ఖర్చు పెట్టానన్న జడ శ్రావణ్‌కు అంత డబ్బెలా వచ్చిందన్నారు. జోసెఫ్, ప్రకాశ్‌రాజ్, జడ శ్రావణ్‌కు వైకాపా నుంచి సాయం అందుతోంది. కూటమి బంధాన్ని దెబ్బతీయడమే వారందరి లక్ష్యం అని కందుల దుర్గేశ్ అన్నారు.

# గురజాడ తొలి స్నాతకోత్సవం విశాఖలో తగదు

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, విజయనగరం వంటి వెనుకబడిన జిల్లాలో విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో నిర్వహించడం సముచితమని పేర్కొన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించడం వల్ల విజయనగరం జిల్లా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసనలు వ్యక్తమవుతున్నాయని లేఖలో తెలిపారు. ఈ నిర్ణయం వల్ల జిల్లా ప్రజల గౌరవం, ఆనందం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగర ప్రజల అభిప్రాయాలను గౌరవించి, జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవాన్ని విజయనగరంలోనే నిర్వహించేలా నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని గవర్నర్‌ను కోరారు. విజయనగరం ప్రజల అసంతృప్తి, నిరసనలను ఈ లేఖ ద్వారా గవర్నర్ దృష్టికి తీసుకువస్తున్నట్టు బొత్స తెలిపారు.

# డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

(మొదటి పేజీ తరువాయి)



భాగంగా మణుగూరు సింగరేణి పీకే ఓసీపీ-2 ను సందర్శించారు. ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడేందుకు కవిత ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కవితను సింగరేణి అధికారులు అనుమతించడంతో కార్మికులతో మాట్లాడారు. ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని అన్నారు. అలియాస్ పేర్లు ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలన్నారు. సింగరేణి బకాయిలు రూ.50 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మూడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు.

మనజనప్రగతి

11 - 07 - 2026

## సహకార సంఘాల్లో పారదర్శకతకు సాంకేతికతే కీలకం: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు బ్యూరో, మన జనప్రగతి, జూలై 10:-** జిల్లాలోని సహకార సంఘాల పరిపాలనను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు హెచ్ఆర్ఎంఎస్ మాడ్యూల్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశంలో సహకార సంఘాల పనితీరు, ఉద్యోగుల జీతాల చెల్లింపులు, డైనమిక్ ఎండ్ ఆఫ్ ది డే (జుూణ) విధానం, గోదాముల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలోని 43 సహకార సంఘాల్లో రోజువారీ డైనమిక్ ఈఓడీ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, అర్హులైన ఉద్యోగులందరికీ రెండు రోజుల్లో హెచ్ఆర్ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లించాలని డీసీసీబీ సీఈఓకు ఆదేశించారు. అలాగే కల్లూరు మండలం పర్లలో 2,900 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న ధాన్య నిల్వ గోదాముకు సంబంధించిన డీపీఆర్‌కు కమిటీ ఆమోదం తెలిపింది. రైతులు, సభ్యులకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కోఆపరేటివ్ అధికారి శిరీష, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, కేడీసీసీ బ్యాంకు సీఈవో బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు: జిల్లా కలెక్టర్ ఎ. సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 10:-** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎ. సిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 11న జిల్లాలోని అన్ని పిహెచ్సి,యుపిహెచ్సి తో పాటు అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి పిహెచ్సి,యుపిహెచ్సి పరిధిలో ప్రజా అవగాహన ర్యాలీలు, అవగాహన శిబిరాలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. కుటుంబ నియంత్రణ, తల్లి-శిశు ఆరోగ్యం, ఆరోగ్యకరమైన కుటుంబ వ్యవస్థ, చిన్న కుటుంబంసంతోషకరమైన కుటుంబం అనే సందేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున, కుటుంబ నియంత్రణ శాశ్వత మరియు తాత్కాలిక పద్ధతులను ప్రోత్సహించేందుకు "లక్కీ డిప్" కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు, తల్లి-శిశు సంక్షేమం, చిన్న కుటుంబంసంతోషకరమైన కుటుంబం అనే సందేశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కుటుంబ సంక్షేమ అధికారి, సంబంధిత జిల్లా అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భైరవాణికుంట గ్రామ రహదారి నిర్మించాలని వైకుంఠం జ్యోతికి వినతి



**దేవనకొండ, మన జనప్రగతి, జూలై 10:-** దేవనకొండ మండలం భైరవాణికుంట గ్రామ ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని, వర్షాకాలంలో బురదమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి రాకపోకలు కష్టంగా మారాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతిని కలిసి వినతిపత్రం సమర్పించి, రహదారి నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి నిర్మాణం చేపట్టేలా కృషి చేస్తానని వైకుంఠం జ్యోతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీటీసీ విజయ్ భాస్కర్ గౌడ్, టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేస్తేనే జిల్లా అభివృద్ధి: జేసీ డా. నిధి మీనా




**కడప మన జనప్రగతి జూలై 10:-** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తేనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్ఆర్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. జెడ్పీ చైర్మన్ ఎం. రాంగోవిందరెడ్డి అధ్యక్షతన జరిగిన వైఎస్ఆర్ కడపఅన్నమయ్య ఉమ్మడి జిల్లాల జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్‌కు ముందస్తు చర్యలు చేపట్టామని, మైక్రో ఇరిగేషన్, ఉద్యాన పంటలకు ప్రోత్సాహం, గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీరు, వైద్యం, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. కోవిడ్, సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. సమావేశంలో సభ్యులు రాజంపేట ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు, సెయిల్ సోలార్ పార్కు భూసేకరణ, అంగన్వాడీ భవనాల కొరత, రైతుల సమస్యలు, పంట బీమా, కోవిడ్ నివారణ, వైద్యుల కొరత, తాగునీటి పైప్‌లైన్ల మరమ్మతులు, భూసేకరణ పరిహారం తదితర అంశాలను ప్రస్తావించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

# సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**● రాష్ట్ర సమాచార కమిషనర్ వంటేరు రవిబాబు ● ఆర్‌టీఐ రికార్డుల నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు ● లోపాలున్న కార్యాలయాలకు షోకాజ్ నోటీసులు, చక్కటి నిర్వహణకు అభినందనలు**



**కడప,మన జనప్రగతి జూలై 10:-** సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) అమలులో ప్రభుత్వ కార్యాలయాలు.. పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని రాష్ట్ర సమాచార కమిషనర్ వంటేరు రవిబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం వైఎస్సార్ కడప జిల్లా పర్యటనలో భాగంగా ఆయన కడప, సీకే దిన్నె మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఆర్‌టీఐ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ కమిషనర్ వంటేరు రవిబాబు.. మొదట కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేయగా నిర్వహణ సంతృప్తికరంగా ఉందని అభినందించారు. అనంతరం కడప జిల్లా కోర్టును సందర్శించి ఆర్‌టీఐ చట్టంలోని 4(1)(బి) నిబంధనల ప్రకారం తప్పనిసరిగా నిర్వహించాల్సిన సమాచారాన్ని అందుబాటులో ఉంచకపోవడంతో సంబంధిత ప్రజా సమాచార అధికారికి (పీఐఓ) షోకాజ్ నోటీసు జారీ చేశారు. తర్వాత చింతకొమ్మదిన్నె మండలంలోని మూలవంక స్వర్ణ గ్రామ సచివాలయంలో కూడా 4(1)(బి) నిబంధనల అమలులో లోపాలు గుర్తించి సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం నాగిరెడ్డిపల్లి స్వర్ణ గ్రామ సచివాలయంలో తనిఖీ నిర్వహించి అక్కడ కూడా 4(1)(బి) నిబంధనల ప్రకారం వివరాలు నిర్వహించకపోవడంతో షోకాజ్ నోటీసు ఇచ్చారు. తెలుగు గంగా కార్యాలయంలో ఆర్‌టీఐ రికార్డుల నిర్వహణలో లోపాలు గుర్తించి సంబంధిత ప్రజా సమాచార అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. చింతకొమ్మదిన్నె తహసీల్దార్ కార్యాలయం, చింతకొమ్మదిన్నె ఎంపీడీవో కార్యాలయంలను పరిశీలించగా రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండటంతో అధికారులను అభినందించారు. ఊటుకూరు వార్డు పరిపాలన సచివాలయంలో ఆర్‌టీఐ వివరాల బోర్డు, డీఆర్టీఎస్ఐఎల్ఎస్ బోర్డు ప్రదర్శించకపోవడంతో సంబంధిత వార్డు పరిపాలన అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ఆర్‌టీఐ వివరాల బోర్డు నిర్వహించకపోవడంపై కూడా షోకాజ్ నోటీసు ఇచ్చారు. చివరగా కడప జిల్లా కలెక్టరేట్ లోని ఏవో కార్యాలయాన్ని, జిల్లా ఖజానా కార్యాలయం, గృహ నిర్మాణ శాఖ తదితర కార్యాలయంలలో ఆర్‌టీఐ రికార్డులను పరిశీలించిన రాష్ట్ర సమాచార కమిషనర్, అక్కడి రికార్డుల నిర్వహణపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేసి సంబంధిత అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా వంటేరు రవిబాబు మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్‌టీఐ చట్టంలోని 4(1)(బి) నిబంధనల మేరకు స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పౌర సేవల ప్రణాళిక (సిటిజన్ చార్టర్), ప్రజా సమాచార అధికారుల వివరాలు, ఆర్‌టీఐ సమాచారం ప్రదర్శించే బోర్డులు స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించే విధంగా చట్టంలోని నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, ప్రతి కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, పౌర సేవల సమాచార ప్రదర్శన సక్రమంగా ఉండాలని సూచించారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే సమయంలో ఆదర్శంగా రికార్డులు నిర్వహిస్తున్న కార్యాలయాలను ఇతర శాఖలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# ఆహార భద్రతకు భరోసా.. నాణ్యతపై రాజీ అసలే వద్దు

**రాష్ట్ర ఆహార సంఘం సభ్యురాలు గంజిమాల దేవి**

**2వ రోజు సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, అట్లూరు మండలాల్లో విస్తృత తనిఖీలు**



**కడప రూరల్ మన జనప్రగతి జూలై 10:-** అర్హులైన ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఆహార హక్కుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, రాజీకి తావులేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార సంఘం సభ్యురాలు గంజిమాల దేవి స్పష్టం చేశారు. రెండో రోజు శుక్రవారం నిర్వహించిన విస్తృత క్షేత్ర పర్యటనలో ఆమె సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, అట్లూరు మండలాల్లోని పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ముందుగా సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి ప్రజా పంపిణీ దుకాణం, బాకరపేట జడ్పీ ఉన్నత పాఠశాలలను సందర్శించి రేషన్ సరుకుల పంపిణీ, నిల్వలు, రికార్డుల నిర్వహణతో పాటు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తాగునీరు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం జడ్పీ ఉన్నత పాఠశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఎంపీపీ ఉర్దూ పాఠశాల, ఎంఎల్ఎస్ నిల్వ కేంద్రంను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత, పోషకాహారం పంపిణీ, నిల్వ విధానాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. నందలూరు మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, జడ్పీ జూనియర్ కళాశాల, మహాత్మ జ్యోతిబా పూలే వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి, తాగునీటి సౌకర్యాలు, వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు. చివరగా అట్లూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థినులకు అందుతున్న విద్యా, వసతి, పోషకాహార సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా గంజిమాల దేవి మాట్లాడుతూ.. ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా అమలయ్యేలా చూడాలని, రేషన్ సరుకులు నిర్ణీత ప్రమాణాలతో లబ్ధిదారులకు అందేలా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, రికార్డుల నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నాణ్యత, పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థతో పాటు అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాల్లో అందిస్తున్న ఆహార సేవలు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

# అధికార భాషా హిందీ వినియోగం పెంపునకు యూసీఐఎల్ ప్రత్యేక చొరవ

**ఐదు రోజులపాటు 50 మంది ఉద్యోగులకు సమగ్ర శిక్షణ**

**అధికారిక లేఖా వ్యవహారంపై ప్రాయోగిక అవగాహన**






**వేముల మన జనప్రగతి జూలై 10:-** కేంద్ర ప్రభుత్వ అధికార భాషా విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ఉద్యోగుల్లో హిందీ వినియోగాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) తుమ్మలపల్లె యూనిట్ ప్రత్యేక చొరవ చూపుతోంది. ఇందులో భాగంగా 202627 సంవత్సరానికి సంబంధించిన తొలి ఐదు రోజుల హిందీ ధృవీకరణ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి శుక్రవారం ఘనంగా ముగించింది. హైదరాబాద్‌కు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ (భాష) డాక్టర్ రవిచంద్ర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో అధికార భాషా చట్టం,రాజభాషా నిబంధనలు,హిందీలో అధికారిక లేఖా వ్యవహారం,ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీ వినియోగంపై ఉద్యోగులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. తుమ్మలపల్లె యూనిట్‌లోని వివిధ విభాగాలకు చెందిన 50 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. సిద్ధాంతపరమైన బోధనతో పాటు ఆచరణాత్మక శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఉద్యోగులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ముగింపు కార్యక్రమంలో యూసీఐఎల్ జీఎం (మిల్) సుమన్ సర్కార్, డీజీఎం ప్రభాస్ రంజన్, డీజీఎం కిశోర్ భగత్, అధికార భాషా అమలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శిక్షణను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ రవిచంద్ర రావును అధికారులు శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ...అధికార భాషా హిందీ అమలులో యూసీఐఎల్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. ఉద్యోగులు తమ రోజువారీ అధికారిక విధులు, లేఖా వ్యవహారాల్లో హిందీ వినియోగాన్ని మరింత పెంచాలని సూచించారు. యూనిట్ హెడ్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఉద్యోగుల నైపుణ్యాలను,పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విపిన్ కుమార్ శర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పీ.కె.నాయక్,ఓ. సిద్ధయ్య, ఎల్.ఏ.ఎస్.రెడ్డి,వి.వెంకట రమణ,జి. గురయ్య, ఎ.విశ్వనాథ్,ఓ.బాలపీరమ్మ, డి.వెంకటయ్య,సి. భవాని,అభిషేక్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు. శిక్షణ ద్వారా అధికారిక లేఖా వ్యవహారంలో హిందీ వినియోగంపై మరింత ఆత్మవిశ్వాసం పెరిగిందని ఉద్యోగులు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ అధికార భాషా అమలు,ఉద్యోగుల నైపుణ్యాల అభివృద్ధికి ఇటువంటి శిక్షణలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.



## వన మహోత్సవంలో భాగంగా ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో 1,000 మొక్కల నాటకం

**సిద్ధవటం, మన జనప్రగతి, జూలై 10:** పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏపీఎస్పీ 11వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధవటం మండలం బాకరాపేట సమీపంలోని ఏపీఎస్పీ 11వ పోలీస్ బెటాలియన్‌లో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వీబీజి పథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ, కాలుష్య నియంత్రణకు పచ్చదనం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత వహించాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా వీబీజీ పథకం ద్వారా కూలీల సహకారంతో 1,000 మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు ప్రసాద్, రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య, మేటి, రెడ్డయ్యతో పాటు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శీతల గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..

**- ఈ నెల 29, 30న జాతర మహోత్సవం**



**సిద్ధవటం, మన జనప్రగతి, జూలై 10:-** సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామపంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన గ్రామదేవత శ్రీ శీతల గంగమ్మ తల్లికి శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కొబ్బరికాయలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రంగమ్మ మాట్లాడుతూ, ఈ నెల 29, 30 తేదీల్లో బుధ, గురువారాలు శ్రీ శీతల గంగమ్మ తల్లి 23వ వార్షిక జాతర మహోత్సవాన్ని ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డిఎస్పి వెంకట్రామయ్యకి ఆహ్వానం





**పత్తికొండ మన జనప్రగతి జూలై 10:-** 12 న పత్తికొండలో జరుగు కర్నూలు జిల్లా వాల్మీకి ప్రతిభ పురస్కారాలకు స్థానిక డిఎస్పీ గారు వెంకట్రామయ్య గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది అని కార్య నిర్వాహకులు అయినా సాయిబాబా రమేష్ రామాంజనేయ లు పులి శేఖర్ తెలియజేసినారు కర్నూలు జిల్లాలో ఉన్న వాల్మీకి ఉదోగ్యస్థలు అందరూ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థుల ప్రతిభ పురస్కారాలు కార్యక్రమం జయపద్రం చేయవలసిందిగా పేరుపేరునా కోరు చున్నాం కర్నూలు జిల్లా వాల్మీకి బోయ సంఘంలో రిటైర్డ్ అయిన వారు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని విద్యార్థులును ప్రోత్సహించవలసింది కోరడమైనది ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం మొదలు అవుతుంది జిల్లాలో ఉన్న వాల్మీకి విద్యార్థులకు మండలాల వారీగా గవర్నమెంట్ స్కూల్లో చదివిన విద్యార్థులకు సి దీవర్ ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రోత్సహకం లు ఇవ్వ డం జరిగుతుంది ఈ కార్యక్రమము పత్తికొండ సాయిబాబా గుడి ధ్యాన మందిరం లో జరుగుతుంది అని వారు తెలియజేసినారు

## నేషనల్ స్పోర్ట్స్ డే 2026 విజయవంతం చేయండి

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జులై 10:-** నేషనల్ స్పోర్ట్స్ డే 2026ను జయప్రదం చేయాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. శుక్రవారం అయనా ఈ సందర్భంగా అమరావతి చాంపియన్షిప్ కప్ 2026 కు సంబంధించి తన చాంబర్లో పోస్టర్ ఆవిష్కరించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి భూపతి రావు , జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి, కర్నూల్, శిక్షకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## "నేడే జాతీయ లోక్ అదాలత్: జిల్లా వ్యాప్తంగా 29 బెంచీలు ఏర్పాటు



**కడప మన జనప్రగతి జూలై 10:-** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో నేటి ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించబడుతుంది.అని అన్నారు జిల్లా వ్యాప్తంగా 29 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. కడప నందు 8, ప్రొద్దుటూరు నందు 5, రాజంపేట నందు 3, రాయచోటి నందు 3, బద్వేల్ నందు 2, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు మరియు రైల్వే కోడూరు నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేయడం జరిగినది.మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్: 08562 258622, 244622ఈమెయిల్ అడ్రస్: kadapa.dcourts.gov.in dlsakdp@gmail.com కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ లో తమ కేసులను రాజీ చేసుకుని సత్వర న్యాయం పొందవచ్చును.న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, చిట్ ఫండ్ కంపెనీ ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, పోలీసు అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు "జాతీయ లోక్ అదాలత్ ను" జయప్రదం చేయవలసిందిగా గౌరవ డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారు మరియు గౌరవ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ- కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మైదుకూరు రోడ్డు పనుల్లో అవకతవకలు: మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆరోపణలు




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 10:-** ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డు నిర్మాణ పనులపై మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రూ.5 కోట్ల వ్యయంతో చేపడుతున్న 580 మీటర్ల రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించిన ఆయన, పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా రాచమల్లు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తనయుడు కొండారెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల్లో పలు అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న కాలువలను ప్రణాళిక ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా మలుపులు తిప్పారని, కొంతమంది భవన యజమానుల నుంచి డబ్బులు తీసుకుని కాలువల నిర్మాణంలో మార్పులు చేశారని ఆరోపించారు. సింగిల్ టెండర్ ద్వారా 4.95 శాతం అదనపు కోట్‌తో పనులు దక్కించుకున్నారని, ప్రస్తుతం జరుగుతున్న పనులు నాసిరకంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో నాసిరకం పనులు జరిగితే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రకటించారని గుర్తుచేసిన రాచమల్లు, అదే ప్రమాణాలను ప్రస్తుతం జరుగుతున్న మైదుకూరు రోడ్డు పనులపై కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశామని, మున్సిపాలిటీలో చేపట్టిన 1165 అభివృద్ధి పనులు తక్కువ టెండర్లతో నాణ్యతగా పూర్తి చేశామని తెలిపారు. ఆ పనులపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన విజిలెన్స్ అధికారులు కూడా నాణ్యత సంతృప్తికరంగా ఉందని నివేదిక ఇచ్చారని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## జడ్పీ సర్వసభ్య సమావేశంలో ప్రొద్దుటూరు సమస్యలపై ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గళం

**● 300 పడకల ఆసుపత్రి పనుల జాప్యంపై కాంట్రాక్టర్ తొలగింపునకు తీర్మానం ● వరదలు, రైతుల బీమా, ఎన్ హెచ్ -440, స్మార్ట్ కిచెన్, హై లెవల్ బ్రిడ్జి పనుల వేగవంతంపై అధికారులకు ఆదేశాలు**




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 10:-** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక ప్రజా సమస్యలను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రస్తావించారు. ప్రజలకు మేలు చేసే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రొద్దుటూరులో నిర్మాణంలో ఉన్న 3వందల పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పనులు తీవ్ర జాప్యానికి గురవుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయడంలో విఫలమైన కాంట్రాక్టర్‌ను వెంటనే తొలగించి, అగ్రిమెంట్‌ను రద్దు చేయాలని కోరగా, ఈ అంశంపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదలు, ఇతర ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.రైతులకు పంటల బీమా పథకంపై పూర్తి అవగాహన కల్పించి, ఇన్సూరెన్స్ నమోదు ప్రక్రియతో పాటు బీమా వివరాలను గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి ఎన్ హెచ్ -440 పరిధిలోని ప్రొద్దుటూరువేంపల్లి రహదారి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రొద్దుటూరుధర్మల్ హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులకు సంబంధించిన భూసేకరణ, అటవీ భూమి అనుమతుల ప్రక్రియలను తక్షణమే పూర్తి చేసి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు.

## 15వ తేదీ నుండి 24 వరకు వారాహి అమ్మవారి గుప్త నవరాత్రి ఉత్సవాలు

**● వ్యవస్థాపకురాలు కాళ్ల లక్ష్మీ ప్రసన్న వెల్లడి**



**కాకినాడ రూరల్, మన జనప్రగతి జూలై 10:-** కాకినాడ రూరల్ కొవ్వూరులో వారాహి అమ్మవారి ప్రాంగణంలో గుప్త నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని వ్యవస్థాపకురాలు కాళ్ల లక్ష్మీ ప్రసన్న తెలిపారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు గ్రామంలో ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.15వ తేదీ ఉదయం 5గంటలకు మాలధారణ దీక్ష ప్రారంభం అవుతుందని కాశీ క్షేత్ర పరిపాలకురాలుగా అమ్మవారి కీర్తి ఎంతో ఉందన్నారు. భక్తులు సమస్యలు నుంచి త్వరితగతిన బయట పడేందుకు అమ్మవారిని ఉపాసనతో ప్రార్థించాలని, ఉదయం వేళల్లో అమ్మవారికి దీపారాధనలు చేసి రాత్రి వేళల్లో పూజిస్తే అనుకున్న పనులు జరుగుతాయని వివరించారు. అమ్మవారికి పానకం, చక్రపొంగలి, దద్దోజనం నైవేద్యంగా సమర్పించాలన్నారు. అమ్మవారు భూదేవత అయినందున క్యారెట్, బీట్రూట్, చిలకడ దుంపలు, కాయగూరలుతో పాటు భూమి నుంచి వచ్చే ఆహార పదార్థాలు అన్నీ ప్రసాదం రూపంలో పెట్టవచ్చన్నారు. తమ ప్రాంగణంలో నిర్విరామ అన్నదానం, హోమాలు నిర్వహిస్తున్నామన్నారు.మామూలు రోజులు కన్నా అమ్మవారిని ఆషాఢమాసంలో భక్తితో పూజించడం వలన కుటుంబం అంతటికీ అనుగ్రహం వేగంగా లభిస్తుందన్నారు. దీక్ష చేపట్టే వారు భూ శయనం, బ్రహ్మచర్యం, ఒంటి పూట భోజనం, కాయగూరల భోజనం తిని నియమాలు పాటించాలని విజ్ఞప్తి చేసారు. గుప్త నవరాత్రుల తర్వాత తాను విశ్రాంతి తీసుకుంటానని, ఆలయం స్థాపించినప్పటి నుండి నిర్విరామంగా అమ్మవారికి సేవలు చేస్తున్నానని తమ కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఇంటిలో పూజించే అమ్మవారిగా కొలిచామని లక్ష్మీ ప్రసన్న తెలిపారు. రాష్ట్రస్థాయిలో కొవ్వూరు అమ్మవారికి ఇంత ఆదరణ లభిస్తుందని ఎప్పుడూ అనుకోలేదన్నారు. ఈ సమావేశంలో ధర్మకర్త కాళ్ళ సత్యనారాయణతో పాటు అమ్మవారి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోగి ఇంటి వద్దకే వైద్య సేవలు

**- హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రేతో 83 మందికి పరీక్షలు**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 10:-** పట్టణంలోని యూ పి హెచ్ సి టీబీ రోడ్ పరిధిలోని భాకరాపేటలో వైద్యాధికారి డాక్టర్ కటారి మానస ఆధ్వర్యంలో హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే పరికరంతో ప్రత్యేక వైద్య పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కటారి మానస మాట్లాడుతూ, పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ వినూత్న సేవను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే పరికరాన్ని సులభంగా ఏ ప్రాంతానికైనా తీసుకెళ్లి రోగులను గుర్తించి, త్వరితగతిన వ్యాధి నిర్ధారణ చేసి అవసరమైన చికిత్స అందించవచ్చని తెలిపారు. దీంతో ప్రజలకు ఇంటి వద్దనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 83 మందికి హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉండేల గురివిరెడ్డి, డీపీఎం శివశంకరయ్య, టీబీ సూపర్వైజర్ రాజారత్నం, ప్రొద్దుటూరు టీయూ సిబ్బంది హుస్సేన్ బాషా, సిద్ధారెడ్డి, ప్రసాద్, గంగాదేవి, సీఓ ఎంవీ సుబ్బారెడ్డి, వార్డు హెల్త్ సెక్రటరీ ఎం. రెబకా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి వెళ్లిన జిల్లా పరిషత్ హైస్కూల్ రామనపల్లె విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ





**చెన్నూరు మన జనప్రగతి జులై 10:-** గత సంవత్సరము స్కూల్ గేమ్స్ లో భాగంగా చెన్నూరు మండలం నుండి మొట్టమొదటిసారిగా 60 మంది రాష్ట్రస్థాయికి మరియు నలుగురు జాతీయ స్థాయికి స్కూల్ గేమ్స్ లో భాగంగా క్రీడాకారులు పాల్గొనడం తెలిసిందే .గతంలో కోకో, కబడి, నెట్ బాల్ క్రీడల్లో మాత్రమే జాతీయస్థాయి రాష్ట్రస్థాయివెళ్లారు. కానీ ఇప్పుడు రామనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు ఫిజికల్ డైరెక్టర్ గా పోలంకి గణేష్ బాబు గా వచ్చిన తర్వాత స్విమ్మింగ్,బాక్సింగ్,నెట్, బాల్, గట్కా ,ఫుట్బాల్, సేపక్ర, రగ్బీ టెన్నిస్,బ్యాట్మెంటన్, స్విమ్మింగ్, మోడ్రన్ పెంటలియన్ ఇంకా అనేక రకములైన గేమ్స్ను ఫిజికల్ డైరెక్టర్ గారు శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్రస్థాయికి మరియు గట్కా,రబ్బీ, నెట్బాల్ క్రీడలలో జాతీయ స్థాయికి తీసుకొని వెళ్లారు. స్కూల్ గేమ్స్ లో రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి ఫిజికల్ డైరెక్టర్ గణేష్ బాబు విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు, ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ గణేష్ బాబు మాట్లాడుతూ ఇప్పుడు మన రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు మరియు లోకేష్ స్పోర్ట్స్ కి ఎంతో ఆదరణ తీసుకొస్తూ మూడు పర్సెంట్ రిజర్వేషన్ కల్పించడం వల్ల క్రీడాకారులకు ఎంతో ఉపయోగంగా కరంగా ఉన్నది. వాటి వల్ల ఉద్యోగాల్లో గాని కాలేజీలలో గాని చేరుటకు క్రీడాకారులకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు ఈ తరుణంలో ఒక స్కూల్ నుండి 60మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి మరియు 4 జాతీయస్థాయి ఆడడం విశేషం అన్నారు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరి మాట్లాడుతూ పోలంకి గణేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులను అనేక రకాలుగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దవలెను అని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఉమా మహేశ్వరి తో పాటు ఫిసికల్ డైరెక్టర్ గణేష్ బాబు బాబాయ్య ,సుబ్బారెడ్డి ,మహేశ్వర్ రెడ్డి లక్ష్మీకాంతమ్మ మేడం దుర్గా సుశీల మేడం,భాగ్యవతి మేడం,మంజులవాని పాల్గొని క్రీడాకారులకు మరియు ఫిజికల్ డైరెక్టర్ పోలంకి గణేష్ బాబు కి అభినందలు తెలిపారు.

# రాజంపేట టీడీపీ ఇన్‌చార్జ్‌పై కొమరా వెంకట నరసయ్య తీవ్ర ఆరోపణలు

**● అభివృద్ధి పనులు, ఇసుక దోపిడీ వ్యవహారాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తి**



**సిద్ధవటం, మన జనప్రగతి, జూలై 10: -** రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కేటాయింపులు, ఇసుక దోపిడీ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామంలో శుక్రవారం టీడీపీ ఎన్నారై విభాగం సీనియర్ నాయకుడు చలపాటి చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజంపేట టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అభివృద్ధి పనుల్లో శాతం తీసుకుని కేటాయింపులు చేస్తున్నారని, పార్టీకి ఫిర్యాదు చేసిన సీనియర్ నాయకులను కోవర్టులుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. 2024 ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయలేదని కూడా విమర్శించారు. ఇసుక కుంభకోణంపై ఫిర్యాదు చేసిన వారిపైనే చర్యలు తీసుకునే పరిస్థితి నెలకొందని, పార్టీలో కొత్తగా చేరిన వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సీనియర్ నాయకులు, కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఇసుక దోపిడీపై ఇప్పటికే పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశామని, అవసరమైతే జాతీయ హరిత ట్రిబ్యునల్ ఎన్‌జీటీ ను కూడా ఆశ్రయిస్తామని తెలిపారు. సమావేశంలో కొండ శ్రీనివాసులు, నీతి ఆంజనేయులు, మామిళ్ల ఈశ్వరయ్య, చలపాటి చంద్ర, లక్ష్మీనరసయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, డాక్టర్ శివకుమార్, రామకృష్ణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, మురళీమోహన్, దత్తాత్రేయ, కృష్ణారెడ్డి, వినోద్‌రెడ్డి, సయ్యద్ చాంద్‌బాషా, నూకల రమేష్‌బాబు తదితరులతో పాటు రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం, వీరబల్లి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప ప్రజల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం: కడప ఎమ్మెల్యే మాధవి



**కడప మన జనప్రగతి జూలై 10:-** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూకడప నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పరిష్కారం దిశగా పయనిస్తానని తెలిపారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి కడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి, తమ సమస్యలను మరియు వినతులను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కి అందజేశారు. ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే మాధవి , ప్రతి ఒక్కరి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో ఫోన్ లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. కడప నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడూ ముందుండి అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కొరమేనుగుంటలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**● తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి ● తుడా నిధులతో నూతన మురుగునీటి కాల్వల నిర్మాణానికి ఘనంగా భూమి పూజ ● సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశం**



**తిరుపతి మన జనప్రగతి జూలై 10: -** నగరపాలక సంస్థ పరిధిలోని కొరమేనుగుంటలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కరిస్తున్నామని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. సుమారు 49.5 లక్షల రూపాయల తిరుపతి నగరాభివృద్ధి సంస్థ నిధులతో నిర్మించతలపెట్టిన నూతన మురుగునీటి కాల్వల (డ్రైనేజీ) నిర్మాణ పనులకు తుడా ఛైర్మన్, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టిటిడి బోర్డు మెంబెర్ పనబాక లక్ష్మి, గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి నగరపాలకక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి శారద, తుడా యస్‌ఈ రవీంద్రయ్య ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఉదయం కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలనలో కొరమేనుగుంట ప్రాంత అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యంతో వదిలేశారని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక స్థానిక ప్రజలు, ఇళ్లలో మురుగునీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కొరమేనుగుంట పరిసర ప్రాంతాల్లో మురుగునీరు సరిగ్గా ప్రవహించక, వర్ష కాలంలో స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత, నగర సుందరీకరణే ధ్యేయంగా తుడా నిధులను కేటాయించి ఈ నూతన మురుగునీటి కాల్వల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గతంలో తుడాను కేవలం ఒకే ఒక్క నియోజకవర్గానికి పరిమితం చేసి రాజకీయం చేశారని, మా కూటమి ప్రభుత్వంలో తుడా పరిధిలోకి వచ్చే తొమ్మిది నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, కొరమేనుగుంటతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా నూతన కాల్వలు, రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకూడదని అధికారులను ఆదేశించారు. తాము వినతి చేసిన వెంటనే ఆయన స్పందించి, కేవలం 2 నెలల లోపే నిధులు మంజూరు చేసి, టెండర్లు పిలిచి, ఈరోజు భూమి పూజ చేయడం మాకెంతో ఆనందాన్ని ఇచ్చిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుడా,మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

**● రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు దేవిగంజి మాల**



**సిద్ధవటం, మన జనప్రగతి, జూలై 10: -** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారాన్ని నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా విద్యార్థులకు అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు దేవిగంజి మాల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సిద్ధవటం మండలం భాకరాపేటలోని చౌకధరల దుకాణం, జిల్లా పరిషత్ పాఠశాల వంటశాల, స్టోర్‌రూమ్‌లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. అలాగే గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేసే పౌష్టికాహారంలోనూ నాణ్యతను కచ్చితంగా పాటించాలని తెలిపారు. చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారునికి నిత్యావసర వస్తువులు సకాలంలో అందేలా డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలని, రేషన్ పంపిణీపై వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో మండల విద్యాశాఖ అధికారి నాగరత్న, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకేసమ్మ, వీఆర్వో హరికృష్ణ, అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీవిద్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాథస్వామి ఆలయ మాన్యం భూముల ఆక్రమణపై ఆందోళన



**సిద్ధవటం, మన జనప్రగతి, జూలై 10: -** సిద్ధవటం మండలంలోని శాఖరాజుపల్లి రెవెన్యూ పరిధిలో గల ఉప్పరపల్లి శ్రీదేవిభూదేవి సమేత శ్రీ రంగనాథస్వామి ఆలయానికి చెందిన దేవుని మాన్యం భూములు ఆక్రమణకు గురయ్యాయనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ఆలయానికి చెందిన విలువైన భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయ నిర్వహణ, నిత్యకైంకర్యాల కోసం కేటాయించిన మాన్యం భూములు అన్యాక్రాంతం కావడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆలయ భూములపై సమగ్ర విచారణ చేపట్టి, ఆక్రమణలను తొలగించి స్వామివారి ఆస్తులను పరిరక్షించాలని భక్తులు కోరుతున్నారు. అలాగే అక్రమ ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# రైల్వే కోడూరులో ట్రాఫిక్ పై ప్రత్యేక డ్రైవ్

**- రోడ్లపై ఆక్రమణలు తొలగింపు**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**



**రైల్వే కోడూరు మన జనప్రగతి జూలై 10: -** రైల్వే కోడూరు పట్టణంలో ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారులను ఆక్రమణల నుంచి విముక్తం చేసేందుకు పోలీసులు శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిం చారు. కోడూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో, కోడూరు సబ్-ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రెడ్డి, పోలీసు సిబ్బంది కలిసి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులకు ఇరువైపులా ఆక్రమించి నిలిపిన తోపుడు బండ్లను తొలగించడంతో పాటు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించారు. అనంతరం వ్యాపారులు, తోపుడు బండి యజమానులు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే నిలిపివేయాలని, రహదారులను ఆక్రమించ రాదని, ట్రాఫిక్ నిర్వహణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా రహదారులను ఆక్రమించడం, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను పార్కింగ్ చేయ డం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# బుడుగుంటపల్లిలో పోలీసుల అవగాహన కార్యక్రమం

**రైల్వే కోడూరు మన జనప్రగతి, జూలై 10: -** బుడుగుంటపల్లి ఎస్సీ కాలనీలో రైల్వే కోడూరు సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రజలకు వివరించారు. సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే డయల్112కు సమాచారం ఇవ్వాలని, సైబర్ మోసాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సీఐ చంద్రశేఖర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# పీఎండీఎస్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ




**కడప,టౌన్ మన జనప్రగతి జూలై 10: -** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర సాధికార సంస్థఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ సంయుక్తంగా రూపొందించిన పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) అవగాహన పోస్టర్ లను ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జెడ్పి ఛైర్మన్ రామ్ గోవింద రెడ్డి లతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. వర్షాకాలానికి ముందే విత్తనాలు చల్లే ఈ విధానం ద్వారా పంటల మొలక, ఎదుగుదల మెరుగుపడి రైతులు అధిక దిగుబడులు సాధించే అవకాశాలు ఉన్నాయని, ఈ విధానంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జేసీ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుబ్రహ్మణ్యం, డిఏవో సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏపీసీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్ జెడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లె, చాగలమర్రి రహదారికి మోక్షం లేదా..?

**- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 10: -** వేంపల్లె - చాగలమర్రి రహదారి విస్తరణ పనులకు ఇప్పట్లో మోక్షం లేదా అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవా రం విలేకరులతో ఆయన మాట్లా డుతూ వేంపల్లె, వీరపునాయుని పల్లి, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, కొర్రపాడు, రాజుపాళెం, చాగలమర్రి జాతీయ రహదారిని కేంద్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక ఏడాదిలో మంజూరు చేసిందన్నా రు. రూ.1321 కోట్ల అంచనాతో 78.95 కి.మీ. రహదారి పొడవు కు టెండర్లు పిలిచారని, ఎన్ఎస్పిఆర్ సంస్థకు టెండర్ దక్కిం దన్నారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం భూసేకరణ పూర్తి చేయని కారణంగా మూడేళ్లైనా పనులు ప్రారంభం కాలేదన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి భూసేకరణ పూర్తి చేయాలని, రహదారి పనులు ప్రారంభం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ ఇఓ జీ.కవిత బాధ్యతలు

**- సమస్యలపై దృష్టి సారించి సత్వరమే చర్యలు**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 10: -** స్థానిక గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారిణిగా జీ.కవిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నెలకొని ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కారానికి చర్యలు చేపడుతామని వెల్లడించారు. దీనికి ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీపై చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య, పంచాయతీ సిబ్బంది శివరామ్, చాను, గౌస్, రాహుల్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
11 - 07 - 2026

# గడువు లోపు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి

**• 167- నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి**



**తిరుపతి మన జనప్రగతి జూలై 10:-** ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోపు నగరంలో ప్రత్యేక ఓటర్ల జాబితా ప్రక్రియను పూర్తి చేయాలని 167- తిరుపతి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని పరసాల వీధి, మర్రి చెన్నారెడ్డి కాలనీ, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వారీగా ఇచ్చిన అన్ని ఎన్యుమరేషన్ ఫారాల్లో పొరపాట్లు లేకుండా స్వయంగా పరిశీలించి స్వీకరించాలని తెలిపారు. ఈ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ యొక్క ప్రాధాన్యత ను వివరించాలని తెలిపారు. సీనియర్ సిటిజన్లు (వృద్ధులు) స్వయంగా వచ్చి తమ ఎన్యుమరేషన్ ఫారాలను ఇస్తున్నారని తెలిపారు. యువత చురుగ్గా పాల్గొని తమ ఓట్లను నమోదు చేసుకోవాలని, మీ ఇంటికి ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ లెవెల్ ఆఫీసర్ కు అందజేయాలని తెలిపారు. ఈ 14 వ తేదీ గడువు ముగుస్తుందని ఈ లోపు అందరూ స్పందించి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా స్వర్ణవార్డు సచివాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఆర్వో లు మూర్తి, రఫీ, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, తదితరులు ఉన్నారు.


# 11 కేవి విద్యుత్ స్థంభంను ఢీ కొన్న ప్రైవేట్ పాఠశాలల బస్సు

**డ్రైవర్‌తో పాటు 15 మంది విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం**



**లక్కిరెడ్డిపల్లి మన జనప్రగతి జూలై 10:-** లక్కిరెడ్డిపల్లి మండలంలోని నల్లందానగర్లో ని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నివాసం సమీపంలో శుక్రవారం సాయంత్రం 11 కేవి విద్యుత్ స్థంభం ను ప్రైవేట్ పాఠశాలల బస్సు ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పింది. అందులో ప్రయాణిస్తున్న డ్రైవర్తోపాటు 15 మంది విద్యార్థులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడడంతో స్థానికులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పిలుచుకుంది. రోడ్డుపై ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభం ను ఓ ప్రయివేట్ పాఠశాల కు చెందిన బస్సు రివర్స్ తీసుకునే సందర్భంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో 11 కెవి విద్యుత్ స్తంభం ఢీకొనడంతో స్తంభం పూర్తిగా విరిగిపోయి వంగిపోయింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండడం తో ఒక్కసారిగా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ స్తంభాలకు పైన ఉన్న 11 కెవి వైర్లు కాస్త గట్టిగా ఉండడంతో స్తంభం విరిగినా బస్సుపై పడకుండా వైర్ల మీద నిలవడంతో పెను ప్రమాదం నుంచి విద్యార్థులు, డ్రైవర్, బస్సు బయట పడింది. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ సంబంధించిన ఏఈ హరినాథ్ సంఘటన స్థలం కు చేరుకుని విరిగిన విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించే పనిలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా కాలం చెల్లిన ప్రైవేటు స్కూల్ బస్సులు లో విద్యార్థుల ప్రాణాలు భద్రత సురక్షితమేనా అని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు,, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు.

# ఉరవకొండ గవిమఠం రూ.22 కోట్ల భూములు బహిరంగ వేలానికి సుదీర్ఘ న్యాయపోరాటానికి ఫలితం






**ఉరవకొండ, మన జనప్రగతి జూలై 10 :-** ఉరవకొండ గవిమఠం సంస్థానానికి చెందిన చేళ్లగురికి గ్రామంలోని 22.40 ఎకరాల విలువైన భూములను బహిరంగ వేలం ద్వారా కౌలుకు ఇవ్వనున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. ఈ ప్రకటనతో ఎన్నో సంవత్సరాలుగా వివాదంలో ఉన్న గవిమఠం భూములు మళ్లీ సంస్థానం ఆధీనంలోకి వచ్చినట్లు భావిస్తున్నారు.సామాజిక కార్యకర్త మీనుగ మధుబాబు చేసిన ఫిర్యాదుల ప్రకారం, అప్పటి దేవాదాయ శాఖ ఈవో మల్లికార్జున రికార్డులను మార్చి, భూములను తనతో పాటు శశికళ, జ్ఞానేశ్వరి, రుషేంద్ర, మంజునాథ్ పేర్లపై సమాన భాగాలుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఆరోపించారు. ఈ ఆరోపణలు ప్రస్తుతం సంబంధిత అధికారుల విచారణకు లోబడి ఉన్న అంశాలు.ఈ వ్యవహారంపై మధుబాబు లోకాయుక్తను ఆశ్రయించగా, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారితో పాటు పేర్కొన్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం.గతంలో వాయిదా పడిన వేలం ప్రక్రియను తాజాగా అధికారులు పునఃప్రారంభించారు. భూములను తిరిగి సంస్థానం ఆధీనంలోకి తీసుకుని హద్దులు నిర్ణయించిన అనంతరం, సర్వే నంబర్లు 111బా, 114దీలోని 22.40 ఎకరాల భూమిని జూలై 16న బహిరంగ వేలం ద్వారా మూడు సంవత్సరాల కాలానికి కౌలుకు ఇవ్వనున్నారు.మీనుగ మధుబాబు మాట్లాడుతూ, మల్లికార్జున పేరిట ఉన్న 4.48 ఎకరాలే కాకుండా, శశికళ, జ్ఞానేశ్వరి, రుషేంద్ర, మంజునాథ్ పేర్లపై ఉన్న మిగిలిన 17.52 ఎకరాల భూములను కూడా పూర్తిగా స్వాధీనం చేసుకుని దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, దేవుడి భూముల ద్వారా పొందిన ఆదాయాన్ని కూడా రికవరీ చేయాలని కోరారు.గవిమఠం భూములు బహిరంగ వేలానికి రావడాన్ని భక్తులు, స్థానికులు స్వాగతిస్తూ, దేవుడి ఆస్తుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నారు.

# వైఎస్సార్సీపీ ఆరోపణలపై డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఫైర్

**• చంద్రశేఖర్ రెడ్డికి ఎన్నికలపై కనీస అవగాహన లేదు • ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపు ఉండదు. అవగాహన లేకుండా మాట్లాడొద్దు. • మంత్రి నారాయణపై ఇసుక ఆరోపణలు ముమ్మాటికీ అబద్ధం • మీడియా ముందుకు వచ్చే ముందు వాస్తవాలు తెలుసుకోండి: వైఎస్సార్సీపీకి రూప్ కుమార్ హితవు**



**నెల్లూరు మన జనప్రగతి జూలై 10:-** నెల్లూరులో ఓటర్ల జాబితా సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు మీడియా ముందుకు వచ్చే ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికిన ఆయన, జూన్ 15 నుండి జూలై 14 వరకు జరుగుతున్న ఈ ప్రక్రియలో ఓట్ల తొలగింపుగానీ, చేర్పుగానీ ఉండదని, కేవలం ఓటర్ల వివరాల సేకరణ, డిజిటలైజేషన్ మాత్రమే జరుగుతుందని స్పష్టం చేశారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో ఇప్పటికే 72 శాతానికి పైగా డిజిటలైజేషన్ పూర్తయిందని, కలెక్టర్ ప్రతిరోజూ ఈ వివరాలను అన్ని పార్టీలకూ అధికారికంగా అందిస్తున్నారని చెబుతూ, ఏ ఒక్క వైఎస్సార్సీపీ కార్యకర్తకైనా ఎన్యుమరేషన్ ఫారం అందలేదని నిరూపించగలరా అని సవాల్ విసిరారు. 47వ డివిజన్‌లో వైఎస్సార్సీపీ నాయకులే స్వయంగా బీఎల్ఓల పక్కన కూర్చుని ఫారాలు పూర్తి చేయిస్తున్నారని, 238వ బూత్ ప్రక్రియపై అనుమానాలు ఉంటే వారి పార్టీ కార్పొరేటర్ నాగార్జునని అడిగి తెలుసుకోవాలని సూచించారు. కేవలం 20 వేల ఓట్లతో గెలిచిన చంద్రశేఖర్ రెడ్డికి సాధారణ ఎన్నికలపై అవగాహన లేదన్న ఆయన, నెల్లూరులోని రామ్మూర్తి నగర్ డోర్ నెంబర్ 15-6-43 లో కనీసం ఇల్లే లేకపోయినా ఏకంగా 28 దొంగ ఓట్లు ఉన్నాయని, ఇలాంటివి నగరంలో మరెన్నో ఉన్నాయని ధ్వజమెత్తారు. అలాగే మంత్రి నారాయణ పై చేస్తున్న ఇసుక అక్రమాల ఆరోపణలు అబద్ధమని, మంత్రి నారాయణ విజన్ ప్రజలకు తెలుసన్నారు..గతంలో 4 వేలు ఉన్న ట్రాక్టర్ ఇసుకను నారాయణ గారు చొరవ తీసుకుని 1,200 లకే పేదలకు అందేలా చేశారని గుర్తు చేస్తూ, అభ్యంతరాలు ఉంటే అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి తప్ప అబద్ధాలు ప్రచారం చేయవద్దని హితవు పలికారు.

# విడపనకల్లులో భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

**- ముగ్గురు అరెస్ట్.. 672 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం**




**ఉరవకొండ,మన జనప్రగతి జూలై 10:-** విడపనకల్లు మండలంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మద్యం రవాణాకు వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని కూడా సీజ్ చేశారు.అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి బి. రామ్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఉరవకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. రవిచంద్ర, ప్రత్యేక అమలు బృందం సిబ్బందితో కలిసి శుక్రవారం తెల్లవారుజామున విడపనకల్లు గ్రామ శివారులోని విడపనకల్లుకరకముక్కల బస్సు మార్గంలో వాహన తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా ఒక ద్విచక్ర వాహనంపై సంచుల్లో మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సంచులను పరిశీలించగా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన హేవార్డ్స్ చీర్స్ విస్కీ బ్రాండ్‌కు చెందిన తొంభై మిల్లీలీటర్ల సామర్థ్యం గల మొత్తం శ్రీఎష్ట్ర టెట్రా ప్యాకెట్లు, ఏడు కార్టన్ పెట్టెల్లో లభించాయి.అక్రమ రవాణాకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితులు విడపనకల్లుకు చెందిన టి. ఆనంద్, టి. వీరేష్, టి. రాజేష్‌లుగా గుర్తించారు. వీరిపై ఉరవకొండ ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.ఈ దాడుల్లో అనంతపురం ప్రత్యేక అమలు బృందం ఇన్‌స్పెక్టర్ జయనాథ్ రెడ్డి, ఉరవకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# చదువుతోనే సమాజంలో మార్పు

**• ఘనంగా ఆర్ బీవీఆర్ఆర్ మహిళా కళాశాల స్నాతకోత్సవ వేడుకలు**

**• మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ బి. సుమతి**




**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 10:-** చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ బి.సుమతి ఐపిఎస్ అన్నారు. రాజ బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల 15వ స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం నారాయణగూడ లోని కళాశాల అడిటోరియంలో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జె. అచ్యుత దేవి అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు సుమతి ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని 2024 -25 విద్యా సంవత్సరానికి చెందిన 302 మంది విద్యార్థినులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినిగా ప్రారంభమైన తన ప్రయాణం నగర పోలీస్ కమీషనర్ స్థాయికి ఎలా చేరుకుందో వివరిస్తూ విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చారు. నాయకత్వ లక్షణాలు, కరుణ, ప్రజలతో అనుబంధం, సేవాభావం వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మహిళా విద్యాభివృద్ధికి ఆర్ బీవీఆర్ఆర్ మహిళా కళాశాల అందిస్తున్న విశిష్ట సేవలను ఆమె ప్రశంసించారు. హ్యూమానిటీస్, సైన్సెస్, కంప్యూటర్స్, కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బంగారు పతకాలు, ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఓయు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె.శశికాంత్, హైదరాబాద్ మహిళా విద్యా సంఘం కార్యదర్శి ప్రొఫెసర్ కె. ముత్యంరెడ్డి, సెక్రెటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ కె.సుదర్శన్ రెడ్డి, కళాశాల పరీక్షల నియంత్రణాధికారి బి. మంజుల, డాక్టర్ ఎం. సుచిత్ర, డాక్టర్ కె.స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లె అమ్మవారి శాలలో డిప్యూటీ ఎంపీడీవో ప్రత్యేక పూజలు




**వేంపల్లె మన జన ప్రగతి జూలై 10:-** వేంపల్లె మెయిన్ బజార్ లో ఉన్న అమ్మవారి శాల లో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారిని శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో కాలింగిరి రమణయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాల అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని విశేష పూజ లు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ డిప్యూటీ ఎంపీడీవోను దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు,జాయింట్ సెక్రటరీ తోటంశెట్టి పెద్దపుల్లయ్య, ఆర్యవైశ్య యువజన సంఘం సెక్రటరీ దొంతు సతీష్, నిర్వాహకులు మిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ: వేంపల్లె సి.ఐ నరసింహులు



**వేంపల్లె మన జనప్రగతి జూలై 10 :-** మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని వేంపల్లి పట్టణ సి.ఐ నరసింహులు పేర్కొన్నారు. మండలంలోని ముతుకూరు గ్రామంలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను వేధింపుల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకొచ్చిందన్నారు. గ్రామాల్లో గాని,పట్టణాల్లో గాని ఎవరైనా వేధింపులకు పాల్పడితే సదరు మహిళలు సత్వరం తమను సంప్రదించాలన్నారు. శక్తి యాప్, రోడ్డు భద్రత, డయల్ 112 పైన సిఐ గ్రామస్తులకు అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంబీఏ స్కాలర్ రాజేంద్ర ప్రసాద్‌కు వైవీయూ డాక్టరేట్



**కడప, మన జనప్రగతి జూలై 10:-** యోగి వేమన విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధక విద్యార్థి రాజేంద్ర ప్రసాద్ కదిరికి వైవియూ డాక్టరేట్ (పీహెచ్.డి. పట్టా) ను ప్రకటించింది. రాజేంద్ర ప్రసాద్ కదిరి వైవియూ బిజినెస్ అండ్ మేనేజ్మెంట్ విభాగ ప్రొఫెసర్ వై. సుబ్బరాయుడు, పర్యవేక్షణలో "హై ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ - భారత స్టాక్ మార్కెట్లపై ప్రభావం" అనే అంశంపై పరిశోధన నిర్వహించి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకాల మేరకు నియమితులైన పరీక్షకుల బోర్డు, వైవా-వోస్ కమిటీ సిఫారసుల ఆధారంగా రాజేంద్రప్రసాద్ డాక్టరేట్ పట్టాకు అర్హులని నిర్ధారించింది. ఈ మేరకు యోగి వేమన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కె.ఎస్.వి. కృష్ణారావు పీహెచ్.డి. నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. రాజేంద్ర ప్రసాద్ రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, మిత్రులు రాజేంద్ర ప్రసాద్ ను అభినందించారు.

# ప్రతి ఓటర్లు సహకరించాలి

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూలై 10:-** ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ జాబితా రూపొందించేందుకు ప్రతి ఓటరు సహకరించాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా ఓటు నమోదు అధికారి మరియు జిల్లా కలెక్టర్ కడప ఆదేశాల మేరకు ఓటరు జాబితాల సర్ 2026 లో భాగంగా స్పెషల్ క్యాంపు ఈనెల 11 తేదీ మరియు 12 తేదీలలో మున్సిపాలిటీలోని ప్రతి పోలింగ్ కేంద్రం మరియు సచివాలయం నందు స్పెషల్ క్యాంపు నిర్వహించబడుతోంది. ప్రతి సచివాలయం నందు బి ఎల్ ఓ, బి ఎల్ ఎ, అంగన్వాడి టీచర్, మెప్మా సిబ్బంది అందుబాటులో ఉండి అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చేయడం మరియు అనర్హులు, మరణించిన వారు, లేదా శాశ్వతముగా వలస వెళ్ళిన వారు చిరునామా మార్చుకున్న వారు లేదా నకిలీ నమోదులను తొలగించడం, 1.7.2026 తేది నాటికి 18 సం నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, ఓటరు అందజేసిన ఈ ఎఫ్ వివరాలు సరైనవిగా ఉన్నాయో లేదో పరిశీలించి డిజిటలైజేషన్ చేయడం జరుగుతుంది అన్నారు. ఓటరు జాబితాల తయారీలో ప్రతి ఓటరు భాగస్వాములు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.


# ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువుల నిల్వలు: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, మన జనప్రగతి, జూలై 10:-** ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా, డీఏపీతో పాటు అన్ని రకాల ఎరువులు రాష్ట్రంలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 3.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 0.90 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు ఉన్నాయని, జిల్లాల వారీగా మార్క్‌ఫెడ్ గోదాముల్లో బఫర్ స్టాక్‌ను సిద్ధంగా ఉంచి అవసరమైన చోట వెంటనే సరఫరా చేస్తున్నామని చెప్పారు. రైతులకు ఎక్కడా ఎరువుల కొరత లేదని, అదనపు ర్యాకుల ద్వారా నిరంతరం నిల్వలు చేరుతున్నాయని పేర్కొన్నారు.జయనగరం జిల్లా సంకిలి రైతు సేవా కేంద్రంలో ఏర్పడిన రద్దీపై స్పందించిన మంత్రి, అదనపు యూరియాను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి టోకెన్ విధానంలో పంపిణీ కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మవద్దని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# గవిమల్లేశ్వర ఫీడర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**- విద్యుత్ అధికారి మైకల్ జాక్సన్**



**వేంపల్లె మన జనప్రగతి జులై 10:-** స్థానిక గవిమల్లేశ్వర ఫీడర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఇంచార్జీ అధికారి మైకల్ జాక్సన్ వెల్లడించారు. ఫీడర్ పరిధిలోని చెట్ల కొమ్మలు తొలగింపు, మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8.30 నుండి 11.30 గంటల వరకు సంబంధిత ప్రాంతాలైన సుమో స్టాండ్, రవిరెడ్డి పెట్రోల్ బంకు, ఎంఎంఆర్ కళ్యాణ మండపం, సాదక్ రైస్ మిల్లు, పాలిటెక్నిక్ కాలేజీ, ఎస్ఆర్ నగర్, పుల్లయ్యతోట, సప్తగిరి రైస్ మిల్లు, గండిరోడ్డు, ఇమామ్ నగర్, శ్రీరామనగర్, తిరుమల థియేటర్ ప్రాంతం, అర్ధకేజీ వీధి, లిటిల్ ఫ్లవర్ స్కూల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు ఐదు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత



**రైల్వే కోడూరు మన జనప్రగతి, జూలై 10:-** రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె మండలాల్లో శనివారం (జూలై 11) ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. ప్రియదర్శన్ రెడ్డి తెలిపారు. విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుని, నిర్వహణ పనుల్లో విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# అనారోగ్యంతో మరణించిన ఎ.ఎస్.ఐ, కానిస్టేబుల్ కుటుంబాలకు రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందచేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

**● కుటుంబ యోగ క్షేమాలు విచారించిన జిల్లా ఎస్.పి అండగా ఉంటామని భరోసా.**



**కడప మన జనప్రగతి జులై 10:-** కడప పోలీస్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యం తో మరణించిన ఏ.ఎస్.ఐ ఎస్.రత్నరాజు మరియు కలమల్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మరణించిన కానిస్టేబుల్ బాలవాసు కుటుంబాలకు (రాజ 932) కుటుంబాలకు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం అందచేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా పోలీసు వితరణ నిధి నుండి ఈ మొత్తాన్ని అందచేశారు. ఏ.ఎస్.ఐ సతీమణి ప్రిస్కిల్లా కు, బాల వాసు తండ్రి బాల గంగన్న కు జిల్లా ఎస్.పి ఆర్థిక సాయం చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి దివంగత ఏ.ఎస్.ఐ, కానిస్టేబుల్ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, డి.పి.ఓ సూపరింటెండెంట్. పి.సురేష్, క్లర్క్ డి.రమేష్ పాల్గొన్నారు.

# 132 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ పనులు

**- నేడు మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత**



**ఉరవకొండ, మన జన ప్రగతి జూలై 10:-** 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అదనంగా 50 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. విద్యుత్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పనులు చేపడుతున్నారు. ఈ కారణంగా సంబంధిత ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు మరియు పత్రికా విలేకర్లు గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారులు ఏ ఈగురుమూర్తి విడుదల చేసిన ఓ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# మిట్ట మల్లేశ్వర దేవస్థానంలో మార్గాశిర ఆరుద్ర నక్షత్రంలో అభిషేకం




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూలై 10:-** మహ శివుని జన్మదిన నక్షత్రమైనటువంటి మాస శివరాత్రిన ఆరుద్ర నక్షత్రం వచ్చే సోమవారం (13 వతేది) తెల్లవారుజామున 3:00 నుంచి పట్టణంలోని శ్రీ మిట్టమల్లేశ్వర దేవస్థానంలో వెలసిన శివలింగానికి ప్రధాన అర్చకులు శివస్వామి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శివ స్వామి మాట్లాడుతూ గత రెండువందల యాబై సంవత్సరములలో ఇప్పటికీ 9 సార్లు మాత్రమే ఈ నక్షత్రము వచ్చింది. ఇలా ఆరుద్ర నక్షత్రము రావడం చాలా అరుదు కావున భక్తాదులు మిట్టమల్లేశ్వర స్వామి దేవస్థానంలో జరిగేటటువంటి ప్రత్యేక అభిషేకములో పాల్గొనవలెనని, అలాగే సోమవారం శివలింగ దర్శనం చేసుకున్నట్లయితే సకల పాపహరణం అని ప్రధానఅర్చకులు శివ స్వామి తెలిపారు. కావున భక్తాదులు తప్పనిసరిగా అరుదుగా వచ్చే(సోమవారం 13వతేది)ఈ నక్షత్రంలో శివుని దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకుడు శివ స్వామి తెలిపారు.

# పోలీసులపై విమర్శలు చేసిన పైలా



**కాకినాడ మన జనప్రగతి జూలై 10:-** వృత్తిపాడు నియోజవర్గం సంబంధించినబీజేపీ నేత పైలా సుభాష్ చంద్రబోస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేశ్వరం నగర పంచాయతీలో అంతులేని అవినీతి జరుగుతుందని అధికారులకు ఫిర్యాదు చేస్తే అవినీతి అధికారులు తనపైన తిరిగి కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ అవినీతి వెనుక పెద్ద నాయకులు ఉన్నారని వారిపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని బాధితులను పోరాడితే తనను పోలీసులు వివరంగా చిత్రహింసలు గురి చేస్తున్నారని తనపై తప్పుడు కేసు పెట్టి అక్రమంగా 20 రోజులు జైలులో ఉంచారనీ మీడియా ముందు వాపోయారు తాను కుటుంబ సభ్యులతో పూరి వెళ్తే పోలీసులు అక్కడికి వచ్చారనీ తానేదో దేశద్రోహిలా సృష్టిస్తున్నారని దీనికి పోలీసులు చేతకానితనమే ప్రత్యక్షంగా కనబడుతుందని దానికి అన్ని సాక్షాలు తన దగ్గర ఉన్నాయని త్వరలోనే కోర్టులో ఈ సమర్పిస్తానని మీడియా ముఖంగా తెలియజేశారు. అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు ఒత్తిడితో తనపై ఎస్పీ తప్పుడు కేసులు పెడుతున్నారనీ తనకు ఏం జరుగుతుందో అని తమ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# మేధా విద్యా సంస్థలు ఆర్.ఇ.యస్ కాలేజ్, మైదుకూరు నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన






**కడప మన జనప్రగతి జులై 10: -** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం మేధా విద్యా సంస్థలు ఆర్.ఇ.యస్ కాలేజ్, మైదుకూరు నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ మరియు టీమ్ చే 'ఓయువతా... మేలుకో" నాటక, పాటల ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా మైదుకూరు యస్.ఐ వెంకటరమణ మాట్లాడుతూ నేటిసమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి వారి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు.మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్స్ రాజారెడ్డి, ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.మైదుకూరు ఏ.యస్.ఐ శివప్రసాద్ రెడ్డి విద్యార్థులచే "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం" అని నినాదాలు చేయించారు."పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను అలరించింది. ఈకార్యక్రమంలో బృందసభ్యులు, కాలేజ్ అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జేబీ శ్రీనివాస్‌ను సన్మానించిన సింగంశెట్టి సుబ్బరామయ్య




**తిరుపతి మన జనప్రగతి జులై 10 :-** తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన జేబీ శ్రీనివాస్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, 100 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ జేబి శ్రీనివాస్ ను సుబ్బరామయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు, తిరుమల హాకర్లు కలసి శాలువతో సత్కరించారు. అనంతరం సింగంశెట్టి సుబ్బరామయ్య మీడియాతో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జేబీ శ్రీనివాస్ భవిష్యత్తులో మరెన్నో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఆయన నేతృత్వంలో తిరుపతిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. త్వరలో జరగబోయే నగరపాలక సంస్థ ఎన్నికలలో జేబీ శ్రీనివాస్ నాయకత్వంలో అత్యధిక మెజారిటీ స్థానాలు గెలుపొందడం ఖాయమని సుబ్బరామయ్య తెలిపారు. జెబి ని కలసిన వారిలో సురేంద్ర రాజు, పోకల జనార్ధన్, ఎల్ఐసి సురేష్ కుమార్, నగేష్, గంగయ్య, భాస్కర్, ఢిల్లీ పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# పియమ్‌పిల జిల్లా అధ్యక్షులుగా జెవివి సూర్యనారాయణ



**కాకినాడ మన జనప్రగతి జూలై 10:-** సమన్వయంతో,నిబద్ధతతో దిశానిర్దేశం చేస్తూ అసోసియేషన్ ను ముందుకు తీసుకుని వెళ్ళాలని పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు.శుక్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్ & ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) కాకినాడ జిల్లా సర్వసభసమావేశం,కార్యవర్గ ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షులు, ఎన్నికల పరిశీలకులు తోరాటి ప్రభాకరరావు అధ్యక్షతన స్థానిక గాంధీనగర్ క్షత్రియ పరిషత్ కళ్యాణమండపంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వీబీటీ రాజు మాట్లాడుతూ పల్లెల్లో ప్రాథమికంగా సేవలందిస్తున్న పీఎంపీల వృత్తి పరిరక్షణకు జాతీయ స్థాయి నుండి మండల స్థాయి వరకూ కృషి చేస్తుంది పీఎంపీ అసోసియేషనే అని,సంఘ నియమ నిబంధనలను అతిక్రమించకుండా వైద్య సేవలందించాలని కోరారు.నేడు ఎన్నికైన మండల నూతన కమిటీ ఆరోగ్య,సామాజిక సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం లో ముందుండాలని కోరారు.రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించి ప్రజా వైద్యులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.తొలుత జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు లో అరుణ హాస్పిటల్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు, గైనకాలజిస్ట్ డాక్టర్ చవ్వాకుల హిమబిందు, డాక్టర్ రవి వెంకట వీర,డాక్టర్ అచ్యుత్ రామ్ లు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన డివిజన్ ఎన్నికల్లో డివిజన్ అధ్యక్షులుగా సీహెచ్ ఏడుకొండలు, డివిజన్ కార్యదర్శి ఎమ్వీ రవికుమార్, డివిజన్ కోశాధికారిగా ఎస్వీ రామారావు లను, జిల్లా కార్యవర్గ ఎన్నికలలో జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా జేవీవీ సూర్యనారాయణ మూర్తి (కాజులూరు),జిల్లా కార్యదర్శిగా ఎమ్డీ తానీషా (పిఠాపురం),జిల్లా కోశాధికారిగా కొపనాతి శ్రీనివాసరావు(కాకినాడ) లు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది.ఈ నూతన కమిటీలను జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు, రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, రాష్ట్ర గౌరవ సలహాదారు కోన చిన్నారావు, రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి పి చిన్ని,పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారి ఎమ్ జితేంద్ర,ఎస్కే నూరుద్దీన్ బాషా, ఎస్కే షరీఫ్, చిక్కాల శ్రీనివాస్, దాసరి ప్రసాద్, జీఎన్ సత్యనారాయణ,రహమాన్ ఖాన్,మట్టా రమేష్,కోల

మనజనప్రగతి
11 - 07 - 2026

# నేడు,రేపు వేముల మండలంలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

- ప్రతి పోలింగ్ కేంద్రం,గ్రామ సచివాలయంలో ప్రత్యేక శిబిరాల నిర్వహణ
- అర్హులందరూ నమోదు,వివరాల సవరణకు సహకరించాలి
- తహసీల్దార్,సహాయ ఎన్నికల నమోదు అధికారి ఎ.శివలక్ష్మి.



**వేముల మన జనప్రగతి జూలై 10:**-ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ2026 కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు వేముల మండలంలో నేడు (శనివారం),రేపు (ఆదివారం) ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్,సహాయ ఎన్నికల నమోదు అధికారి ఎ.శివలక్ష్మి తెలిపారు. జిల్లా ఓటరు నమోదు అధికారి,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రం,గ్రామ సచివాలయంలో ఈ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.అందులో భాగంగా తహసీల్దార్ ఎ.శివలక్ష్మి మాట్లాడుతూ...ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన గణన పత్రాలను వేగంగా నమోదు చేసి ఖచ్చితమైన,పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ ప్రత్యేక శిబిరాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రతి సచివాలయంలో బీఎల్‌వోలు,బీఎల్ఏలు,అంగన్‌వాడీ సిబ్బంది,మెప్మా సిబ్బంది అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సహాయం అందిస్తారని చెప్పారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, మరణించిన వారు,శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు,చిరునామా మార్చుకున్న వారు,నకిలీ నమోదులను గుర్తించి తొలగించే ప్రక్రియను చేపడుతున్నామని వివరించారు.అలాగే 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువతీ,యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటర్లందరూ తమకు అందిన గణన పత్రాన్ని పూర్తిగా నింపి,పేరు,చిరునామా తదితర వివరాలను పరిశీలించి ప్రత్యేక శిబిరాల్లో సమర్పించాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఖచ్చితమైన,పారదర్శకమైన ఓటరు జాబితాల రూపకల్పనలో భాగస్వాములు కావాలని తహసీల్దార్ ఎ.శివలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

# సీఎం చంద్రబాబుపై పూర్తి విశ్వాసం ఉంది..

**కడప జిల్లాలో పార్టీ బలోపేతానికి పెద్దన్నగా వ్యవహరించాలనీ జోనల్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాసరెడ్డికి సీఎం దిశానిర్దేశం**



**కడప మన జనప్రగతి జూలై 10:** తెలుగుదేశం పార్టీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై తనకు పూర్తి విశ్వాసం ఉందని జోనల్ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీ అధినాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కడప జిల్లాలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితమ్మ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, పెళ్లకూరి శ్రీనివాసరెడ్డిలతో కలిసి జోనల్ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడప జిల్లాలో పార్టీ బలోపేతం, సంస్థాగత వ్యవహారాలు, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రితో చర్చించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శ్రీనివాసరెడ్డికి భరోసా కల్పిస్తూ, ఆయన రాజకీయ భవిష్యత్‌పై తాను దృష్టి సారిస్తానని తెలిపినట్లు సమాచారం. జోనల్ కోఆర్డినేటర్ బాధ్యతలకు మాత్రమే పరిమితం కాకుండా, సీనియర్ నాయకుడిగా కడప జిల్లాలో పార్టీ శ్రేణులకు పెద్దన్నగా,మార్గదర్శకుడిగా వ్యవహరించాలని సూచించినట్లు తెలిసింది.నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సీఎం సూచించినట్లు సమాచారం.ఈ సందర్భంగా ఆర్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసాపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. తనకు అప్పగించిన జోనల్ కోఆర్డినేటర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు కడప జిల్లాలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.పార్టీ నాయకత్వం అప్పగించే ప్రతి బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# మాధవ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో బిజెపి బలోపేతం

**- బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్**




**కడప మన జనప్రగతి జులై 10:-** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పి.వి.ఎన్. మాధవ్ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూగత ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేయడంలో ప్రజా సమస్యలపై పోరాటంలో మాధవ్ అనుసరిస్తున్న తీరు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. రానున్న కాలంలో వారి నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామని బిజెపి విజయం మా లక్ష్యంగా కూటులు ప్రభుత్వం నడుస్తుంది అని బొమ్మన విజయ్ తెలిపారు.

# 'కొండా'ను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

- వరంగల్ 25వ డివిజన్‌లో మొదలైన పొలిటికల్ జోష్..!
- సీనియర్ నేత ఆశీస్సులతో ముందుకు సాగుతున్న శ్రేణులు...
- 25వ డివిజన్‌లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా జన్ను శ్యామ్ బృందం ముందడుగు..!




**వరంగల్ టౌన్,మన జనప్రగతి జూలై 10:**-వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సందడి నెలకొంది. వరంగల్ 25వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు జన్ను శ్యామ్ ఆధ్వర్యంలో పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండ మురళీధర్ రావుకు నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో 25వ డివిజన్ పరిధిలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలను ఏ విధంగా తీసుకెళ్లాలనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సీనియర్ నాయకుల అనుభవం, దిశానిర్దేశంతో డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల లాజర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని స్పష్టం చేశారు. పెద్దల ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కలయిక స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

# అధిక లాభాల ఆశ చూపి రూ.98.66 కోట్ల పెట్టుబడుల మోసం

**- ఇద్దరు అరెస్టు, ల్యాప్‌టాప్‌లు, కారు స్వాధీనం**



**కాకినాడ మన జనప్రగతి జూలై 10:-** స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టిస్తామని, ప్రతి నెల స్థిరమైన లాభాలు అందిస్తామని నమ్మబలికి కోట్ల రూపాయల పెట్టుబడులు సేకరించి ప్రజలను మోసం చేసిన కేసులో ఇద్దరిని సర్పవరం పోలీసులు అరెస్టు చేశారు. కాకినాడ నగరంలోని జిల్లా క్రీడా మైదానం ఎదురుగా ఉన్న కేఆర్‌కే ప్లాజాలో 'ఆల్టైటీ జెనెసిస్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో కార్యాలయం నిర్వహిస్తూ 2023 జూలై నుంచి భారీ మొత్తంలో పెట్టుబడులు సేకరించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు సర్పవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ జి బింధు మాధవ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎం కిశోర్ కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు నిర్వహించి ప్రధాన నిందితులు పులుగు మోజేష్ (సంస్థ మేనేజింగ్ డైరెక్టర్), సంధనా లలిత అంబిక (డైరెక్టర్)లను అరెస్టు చేశాయి. వారి వద్ద నుంచి ఆరు ల్యాప్‌టాప్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక కారు, బాండ్లు, ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో మొత్తం 7,342 పెట్టుబడుల ద్వారా రూ.98.66 కోట్లకు పైగా సేకరించినట్లు గుర్తించారు. ఇందులో 3,633 పెట్టుబడులు కొనసాగుతుండగా, వాటి విలువ రూ.53.87 కోట్లుగా ఉంది. ఇప్పటివరకు లాభాలతో కలిపి రూ.16.13 కోట్లు చెల్లించగా, ఇంకా రూ.37.74 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితులను కాకినాడ స్పెషల్ మొబైల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచినట్లు అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎం కిశోర్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయడం కోసం మరో 2నెలల సమయం పొడిగించండి

**ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం ఇప్పటికీ 40% మాత్రమే పూర్తయింది**

**బిఎల్వోలు ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికి తిరిగి అందజేసేట్లు చర్యలు తీసుకోండి**

**ఎన్నికల సంఘాన్ని కోరిన ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్**




**కరీంనగర్, మన జనప్రగతి జూలై 10:-** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి కావడం కోసం మరో రెండు నెలల సమయాన్ని పొడిగించాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎన్నికల సంఘానికి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, శుక్రవారం పట్టణంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో హెల్ప్ డెస్క్ ద్వారా, ఎంఐఎం పార్టీ వాలంటీర్లు, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో నింపే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. శుక్రవారం ఎంఐఎం కార్యాలయానికి సెలవు రోజు అయినప్పటికీ పలు డివిజన్ల ప్రజలు ఎన్యుమరేషన్ ఫారాలను నింపే ప్రక్రియను కొనసాగించాలని తమ దృష్టికి తీసుకురాగా, ప్రజల విజ్ఞప్తి మేరకు శుక్రవారం రోజు సైతం ఎన్యూమరేషన్ ఫారాలను, ఎంఐఎం పార్టీ ద్వారా జిరాక్స్ కాపీలను ఉచితంగా అందజేసి ఆన్లైన్లో, ఆఫ్ లైన్ లో ఫారాలను నింపే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్యుమరేషన్ ఫారాలను ఫిలప్ చేసేందుకు ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, వాలంటీర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం ఇప్పటికి 40 శాతం మాత్రమే పూర్తయిందని, పూర్తిస్థాయిలో ఎన్యుమరేషన్ ఫారాలను భర్తీ చేసే ప్రక్రియ ఆఫ్లైన్, ఆన్లైన్ పూర్తి కావాలంటే మరో రెండు నెలల సమయం పడుతుందన్నారు. బిఎల్వోలు ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికి తిరిగి పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నారని, ఇంటి అడ్రస్ లు తెలియక, ఓటర్ ఐడి లో ఉన్న ఫోన్ నెంబర్లు పనిచేయక ఇబ్బందులకు గురవుతున్నారని, ఎన్నికల సంఘం ఇచ్చిన నెల సమయంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి కావడం కష్టమని చెప్పారు. ఓవైపు ప్రజలు, మరోవైపు బిఎల్వోలు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అనేక సందేహాలు, నివృత్తి కాకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చాలాచోట్ల ఎన్యుమరేషన్ ఫారాలు నింపేందుకు సరైన గైడింగ్ చేసే వాళ్లు లేక తప్పుగా ఎన్యుమరేషన్ ఫారాలు నింపుతున్నారని, ఇదంతా సరిచేసి పూర్తి కావాలంటే ఖచ్చితంగా టైం పొడిగించాలని ఎన్నికల సంఘానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మహిళల కోసం శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించిన ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ కార్యక్రమంలో 60వ డివిజన్ కార్పొరేటర్ నసీం సుల్తాన ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ రాఫియ సుల్తాన, మాజీ కోఆప్షన్ సభ్యురాలు ముంతాజ్ బేగం బాబుజానీ, వాలంటీర్లు అబ్దుల్లా ఖాన్, షేక్ రెహన్, యునూస్, అల్మాస్ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174